


## నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

తన తల్లిని అడిగాడు వెంగళ్రావు కొడుకు జూ లో.

"మమ్మీ.. జిరాఫీల మెడ ఎందుకంత పొడుగ్గా ఉంటుంది?"

"చెట్ల కొమ్మలకుండే ఆకులు తినడానికి వీలుగా" జవాబు చెప్పిందావిడ.

"చెట్ల కొమ్మలు అసలెందుకంత ఎత్తుగా ఉన్నాయి?" మళ్ళీ అడిగాడు వాడు.

"జిరాఫీలు తినచ్చని" జవాబు చెప్పాడు వెంగళ్రావు.

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**మాజిక్** ప్రదర్శన జరుగుతోంది. మెజీషియన్ స్టేజిమీద నిలబడి "ఎవరైనా సరే ఓ యువకుడు స్టేజి మీదకి రండి ప్రేక్షకుల్లోంచి" అన్నాడు.

వెంటనే ఓ యువకుడు స్టేజి మీదకి వచ్చాడు.

మెజీషియన్ "అబ్బాయి నువ్వు నన్ను ఇంతకుముందెప్పుడూ చూడలేదు అవునా?" అన్నాడు ప్రేక్షకులకి అతను తనకు పూర్తి అపరిచితుడని తెలియజేయడానికి.

అబ్బాయి తొణక్కుండా "అవును డేడీ" అన్నాడు.

**ఓ వ్యక్తి** స్మృతి నిర్మాణానికై చందాలు వసూలు చేస్తూ ఓ వ్యాపారస్తుడి ఇంటికి వెళ్ళాడు. వ్యాపారస్తుడు సెక్రటరీతో "అయ్యగారికి కాలికి దెబ్బ తగిలింది విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇప్పుడు చూళ్ళేరు" అని చెప్పమన్నాడు. సెక్రటరీ అలాగే చెప్పాడు.

చందా కోసం వచ్చినాయన కోపాన్ని అదుపులో పెట్టుకుని "నేను మీ యజమానితో కుస్తీ పట్టడానికి రాలేదు. చందా అడగటానికి మాత్రమే వచ్చానని చెప్పు" అన్నాడు.

**చివరి పేషెంటుని** పంపి స్నేహితునితో మాట్లాడుతున్నాడు డాక్టర్ కుక్కుటేశం. ఇంతలో ఫోన్‌లో భార్యకి ఒంట్లో బావుండలేదని, అసలు లేవలేకపోతోందని కబురు వచ్చింది. కుక్కుటేశం తీరిగ్గా హోటల్‌కి వెళ్ళి భోజనం చేసి ఇంటికి బయల్దేరాడు. అతని మిత్రుడు "ఇదేమిట్రా మీ విడకి ఒంట్లో బావుండలేదంటే తీరిగ్గా తిండి తిని బయల్దేరుతున్నావ్?" అనడిగాడు.

"మా ఆవిడెలాగూ వంటచెయ్యలేదు కదరా! అందుకని ఏకంగా భోంచేసి ఇంటికెళితే మంచిదని" అన్నాడు కుక్కుటేశం.

**ఏ దురలవాటులేని** రంగయ్యగార్ని తొంభై ఏళ్ళు నిండిన సందర్భంగా ఇంటర్వ్యూ చేస్తున్నారు పత్రికలవాళ్ళు.

విలేఖరి. మీరిన్నాళ్ళూ రోగ్యంగా ఉండటానికి కారణం మీకే దురలవాటు లేకపోవడమే నంటారా?

రంగయ్య: అవునండీ.

ఇంకేదో ప్రశ్నించబోతున్న విలేఖరి పక్క గదిలోంచి వినిపిస్తున్న గోల వింటూ - గిపోయాడు.

రంగయ్య: ( ఏం లేదులెండి మా నాన్న మళ్ళీ తాగొచ్చి అల్లరి చేస్తున్నట్టున్నాడు.

**ఓ వర్ధమాన** రచయిత బ్రహ్మాండమైన కథ రాసి పత్రికా సంపాదకుడికి పంపిస్తూ హామీ పత్రం జతచేశాడు. "ఈ కథలోని పాత్రలన్నీ కేవలం కల్పితం. చనిపోయిన, బ్రతికి వున్న ఏ వ్యక్తితోనూ ఈ పాత్రలకి సంబంధంగాని, పోలికగానీ లేదు" అని.

కొన్ని రోజులకి పత్రికా సంపాదకుని నుండి "ఈ కథలోని ముఖ్యమైన లోపం అదే" అన్న సూచనతో కథ తిరిగి వచ్చింది.

**"డాక్టర్!** మీరు అర్జంటుగా రావాలి. మా విడ అపెండిసైటిస్‌తో గిలగిల్లాడిపోతోంది"

డాక్టర్ అట్నుంచి తాపీగా "మరేం ఖంగారుపడకండి రావుగారూ! క్రితం సారి పరేషన్లో మీ విడ అపెండిక్సు తీసిపారేసాం కదా! ఇంకేదో అయ్యుంటుంది.

రాజారావు: అబ్బా! ఇప్పుడు బాధపడుతోంది నా కొత్త భార్యండీ బాబూ!

**హాస్పిటల్లో** వున్న కృష్ణమాచార్యుల్ని చూడ్డానికి భార్య ఆండాళ్ళు వచ్చింది. మధ్యలో నర్సు అడ్డుకుని "మీరు అతని వైఫా" అనడిగింది.

"అవును అతన్నైఫునే" అంది పదాల్ని కుదిస్తూ నాజూగ్గా ండాళ్ళు.

**ఓ క్లర్కును** సంస్థ యజమాని తన గదిలోకి పిలిచాడు. "ఏమయ్యా! చాలా రోజుల నుంచి నిన్ను గమనిస్తున్నాను. పని తప్ప నీకు మరో ధ్యాసే లేనట్లుంది. అలా గంటలు గంటలు పనిచేస్తూ ప్రతి చిన్న విషయాన్నీ శ్రద్ధగా పరిశీలిస్తుంటావు" అన్నాడు.

క్లర్కు వెలిగిపోతున్న ముఖంతో "అవునుసార్!" అన్నాడు తన ప్రతిభ యజమాని గుర్తించాడన్న నందంతో.

"అందుకే నిన్ను తప్పని సరిగా ఉద్యోగంలోంచి పీకేయాల్సి వస్తోంది. నీలాంటి వాళ్ళే ఇక్కడన్నీ నేర్చుకుని తర్వాత పోటీ వ్యాపారం ప్రారంభిస్తారు."

**తన కొడుక్కు** వున్న శాస్త్రీయ పరిజ్ఞానానికి మురిసిపోయిన తాయారమ్మ క్లబ్బులో అందరి ముందూ కొడుకు ప్రతిభ చూపించాలనుకుని ఓ రోజు తీసుకువెళ్ళి అందరికీ

పరిచయం చేసింది. తర్వాత "ఒరేయ్ బాబిగా! టీ కెటిల్ మూతిలోంచి ఆవిరి వస్తూందంటే అర్థమేమిటిరా?" అనడిగింది.

బాబిగాడు "నువ్వు నాన్నగారికి వచ్చిన ఉత్తరం చదవటం పూర్తయ్యిందనడానికి గుర్తు" అన్నాడు ముద్దుముద్దుగా.

**దుర్వాసరావ్:** నిన్న అనవసరంగా మా ఆవిణ్ణి కుర్చీతో కొట్టానోయ్. చాలా బాధపడుతున్నాను ఇవాళ కోపం తగ్గాక.

పరమేశం: నిజంగా బాధపడితే మంచిదే

దూర్వాస: అవునోయ్. కొత్త కుర్చీ నిక్షేపంలాంటిది. కొని యింకా నెలకాలేదు ముక్కలై పోయింది.

**పీటర్** చేత వాళ్ళమ్మ రోజూ రాత్రి పడుకోబోయే ముందు ప్రార్ధన చేయించేది. ఒకాగితం గదిలో గోడకు అంటించి రోజూ అది చదువుతూ ప్రార్ధన చేయమని చెప్పింది.

పీటర్ రోజూ పడుకోబోయేముందు కాగితం దగ్గిర నిలబడి "దేవుడా! ఒకసారి ఈ ప్రార్ధన చదువు" అని ప్రార్ధన పూర్తిచేసేవాడు.

**భర్త:** "నువ్వు చచ్చినా కుక్కని మచ్చిక చేసుకోలేవు"

భార్య: "ఓస్ అంతేకదా! కొంచెం ఓపిక పడితే సరి. మొదట్లో మీరు మాత్రం అంత తేలిగ్గా మచ్చికయ్యారా?"

COMMENTS